

2లో

## అక్రమంగా మద్యం నిలువ చేసిన వ్యక్తి అరెస్టు

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
మే : 30 గురువారం సంపుటి : 28 సంచిక : 132

# పెద్దారవీడు మండలంపై తాటిపర్తి భారీ ఆశలు...!






అగ్నిన్యూస్, పెద్దారవీడు: యర్రగొండపాలెం నియోజకవర్గం లో ఎర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం, పెద్దారవీడు, దోర్నాల మండలాల ప్రజలు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించారని విశ్లేషకుల అభిప్రాయం. నియోజకవర్గం లోని ముఖ్యంగా పెద్దారవీడు మండలంలోని 19 పంచాయతీ లలో ఓట్ల పోలింగ్ పై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ భారీ ఆశలు పెట్టుకుంది. గత 2019 ఎన్నికల్లో మాదిరిగా ఈసారి కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మంచి మెజార్టీ వస్తుందని ధీమాతో పార్టీనాయకులు ఉన్నారు.గతంలో కన్నా వెయ్యి ,500 మెజార్టీ తగ్గిన 5 వేల ఓట్ల మెజార్టీ వస్తుందని, పార్టీ వర్గాలు లెక్కలు కడుతుండగా, టిడిపి నాయకులు మాత్రం తమకే 2000 ఓట్ల మెజార్టీ వస్తుందంటూ అంచనాలలో ఉన్నారు.ఇక రాజకీయ విశ్లేషకులు, సీనియర్ రాజకీయ వేత్తలు మాత్రం మూడు వేల పైచిలుకు ఓట్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఖాతాలో పడతాయని పెద్దారవీడు గ్రామ, మండలంలోని 19 పంచాయతీ లలో కలిపి 3000 మెజార్టీతో వైసీపీ లీడింగ్ లో ఉంటుందని స్పష్టం చేస్తున్న వైనం కనిపిస్తుంది.మండలం లో రెడ్డి సామాజిక వర్గంతో పాటు ముస్లింలు, ఎస్సీ సామాజిక వర్గానికి సంబంధించిన నాయకులు,బీసీలు వైసీపీకి వెన్నుదన్నుగా ఉన్నట్లుగా ఒకవర్గం ప్రచారం చేస్తున్నారు. రెడ్డి ,ఎస్సీలు పూర్తిగా వైసిపికి మద్దతు ఇవ్వలేదని టిడిపి వైపు కూడా మొగ్గుచూపారని మరో వర్గం వాదిస్తుంది. మొత్తంమీద గతంలో మాదిరి కాకపోయినా మూడు వేలకు ఏమాత్రం మెజార్టీ తగ్గదనేది ఫైనల్ అంచనాగా పార్టీలోని కొందరు నాయకులు పేర్కొంటున్నారు.

**సర్పంచ్ ఎలక్షన్లో ఓడిపోయిన పంచాయితీలు ...**

ముఖ్యంగా మండలంలో సర్పంచ్ ఎలక్షన్లో దేవరాజు గట్టు, బీ. చెర్లోపల్లె, గుండం చర్ల పంచాయతీలను టిడిపి కైవసం చేసుకుంది..కానీ సార్వత్రిక ఎన్నికలలో వైసీపీ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ వైపు ప్రజలు మొగ్గు చుప్పారని విశ్లేషకుల అంచనా. మండలంలో పంచాయతీల వారిగా టిడిపికి 5 పంచాయతీలలో మెజార్టీ రాగా , వైసిపి 14 పంచాయతీలలో మెజార్టీ వస్తుందని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం.

## ఉపాధీ హామీ పనుల్లో గోల్ మాల్...!

### - సీనియర్ అసిస్టెంట్ ల చేతి వాటం...?



అగ్ని న్యూస్,గిద్దలూరు: మండలంలోని కొత్త కోట గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పనుల్లో దొంగ మస్టర్లు వేసుకొని ప్రజలను, అధికారులను మోసం చేస్తున్నారనే వాదనలు వినవస్తున్నాయి.ఆన్లైన్ మస్టర్ లో కొందరిని, ఆఫ్ లైన్ మస్టర్ లో తమకు నచ్చిన వారిని పని చేయకున్నా కొందరిని యాడ్ చేసి అప్లోడ్ చేస్తున్నట్టు గ్రామస్తుల నుండి వ్యతిరేకత వ్యక్తమవుతున్నా మండల ఆధికారులు పట్టించుకోకపోవడం శోచనీయం. అయితే ఇదంతా మండలాధికారుల కనుసన్నల్లో జరుగుతుంది అని విమర్శలు కూడా ఉన్నాయి.ఇందులో నిజానిజాలు సంబంధిత ఉన్నతాధికారులు తేల్చాలని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.కొత్తకోట పంచాయతీలోని గ్రామ వాలంటీర్ లకు కూడా నెలంతా హాజరు వేసి వారికి ఉపాధి హామీ పనుల వేతనం ఇప్పించి ఓ సీనియర్ అసిస్టెంట్ ఘనత వహించాడు. వాలంటీర్ లకు వారానికి మూడు రోజులు మాత్రమే మస్టర్ వేయాలన్న నియమాన్ని కూడా పక్కన పెట్టిన వైనం,

2లో

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదు

– సీఐ ఆవుల వెంకటేశ్వర్లు



2లో

## అక్రమంగా మద్యం నిలువ చేసిన వ్యక్తి అరెస్టు

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్,గిద్దలూరు: పట్టణంలో  అక్రమంగా మద్యం నిలువ ఉంచిన ఓ వ్యక్తిని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. అదుపులోకి తీసుకున్న వ్యక్తి వద్ద నుండి 30(750ఏం.ఎల్) ఫుల్ బాటిల్ల మద్యం సీసాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా మద్యం నిలువ ఉంచిన వ్యక్తిపై కేసు నమోదు చేశామని సీఐ కొండారెడ్డి తెలిపారు. పట్టుబడ్డ మద్యం గోవా మద్యం అని సిఐ కొండారెడ్డి తెలిపారు.

## ఉపాధీ హామీ పనుల్లో గోల్ మాల్...!

మొదటి పేజీ తరువాయి

అదే పనిగా వారికి ఈ  నెల  వాలంటీర్  పనికి స్టైఫండ్ ఇచ్చిన అధికార ఘనం. ఛీ కొడుతున్న నిరుపేద కూలి...ఇప్పటికే మట్టి మాఫియా పై విమర్శలు వెలువెత్తుతున్న పట్టించుకోని అధికారులు. ఉపాధీ పనులను సైతం జేసీబీ లతో చేసి పనులు చేయకున్నా చేసినట్టు మస్టర్ లు వేసి ప్రజా ప్రభుత్వ ధనానికి గండి కొడుతున్న అధికార యంత్రాంగం నిమ్మకు నీరేతినట్టు వ్యవహారిస్తున్నారు.ప్రజా ధనం, ప్రకృతి వనరులకు గండి పడినా మాకెందుకీ వ్యవహారం మాది మాకు అందిందని అధికారులు చేతులెత్తుతారో లేక ప్రజల మన్ననలు పొందే ప్రభుత్వ అధికారులుగా ఉంటారో వారే తేల్చుకోవాలని మండల ప్రజలు అనుకొంటున్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే  సహించేది లేదు

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్,మార్కాపురం: శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని సీఐ ఆవుల వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం డ్రైవర్స్ కాలనీ, చుట్టుపక్క ప్రాంతాలలోతెల్లవారుజాము నుంచే కార్డెన్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించి  జల్లెడ పట్టారు సరైన పత్రాలు లేని  బైకులు, ఆటో లను  పోలీసులు సీజ్ చేశారు.పట్టణ, గ్రామీణ పరిధిలో అనుమానిత వ్యక్తులు సంచరిస్తే  నేరుగా పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐ ఆవుల వెంకటేశ్వర్లు, ఎస్సైలు అబ్దుల్ రెహమాన్, వేంకటేశ్వర నాయక్ ,పోలీస్  సిబ్బంది పాల్గొన్నారు.

## సీఐ సోమయ్య ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్



అగ్ని న్యూస్,గిద్దలూరు: పట్టణంలోని రాజా నగర్ లో  అర్బన్ సీఐ సోమయ్య ఆధ్వర్యంలో బుధవారం కార్డెన్ సర్చ్ నిర్వహించారు. ఈ కార్డెన్ సెర్చ్ లో సరైన ధ్రువపత్రాలు లేని ఏడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామని గిద్దలూరు అర్బన్ సీఐ సోమయ్య వెల్లడించారు. 2024 అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎక్కడ ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్తగా వ్యవహరిస్తున్నమని సీఐ సోమయ్య అన్నారు. ఈ కార్డెన్ సెర్చ్ లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పకడ్బందీగా 10వ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు



అగ్ని న్యూస్,గిద్దలూరు: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన 10.వ తరగతి సప్లిమెంటరీ పరీక్షా కేంద్రంలో బుధవారం భౌతిక శాస్త్రం పరీక్షకు 76 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 36 మంది  హాజరైనారు. 40 మంది విద్యార్థులు గైహాజరైనారని  డిపార్ట్మెంటల్ ఆఫీసర్ డాక్టర్ మొర్రి.పిచ్చయ్య తెలియజేశారు. విద్యార్థులను పరీక్ష కేంద్రం వెలుపలనే క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్ష హాల్లోకి పంపించారు.పరీక్ష కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన గిద్దలూరు మండల విద్యాశాఖాధికారి-2  జింకా వెంకటేశ్వర్లు  మాట్లాడుతూ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా, పకడ్బందీగా నిర్వహించడానికి  ఇన్విజిలేటర్లు సమర్థవంతంగా విధి నిర్వహణ చేస్తున్నరన్నారు. పరీక్ష కేంద్రం బయట పోలీసు సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు.సెంటర్ నందు రిజిస్ట్రర్ల మెయింటెనెన్స్ సక్రమంగా నిర్వహిస్తున్నామని  చీఫ్ టీ. శ్రీనివాసరెడ్డి తెలిపారు.






## అభిరుచికి తగ్గరుచులు,అదిరే పోషకాలతో గోరుముద్ద



అగ్ని న్యూస్,కంభం: అధిరే పోషకాలు, అభిరుచులకు తగ్గ రుచులతో ప్రభుత్వ పాఠశాలల్లో గోరుముద్ధ నూతన శోభను సంతరించు కోనుందని మండల విద్యాశాఖ అధికారులు మాల్యాద్రి, శర్వాణిలు పేర్కొన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండలంలోని వంట నిర్వాహకులు,సహాయకులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజనం మెనూలోని వంటల తయారీ విధానాలను ప్రముఖ స్టార్ హెూటల్ చెఫ్స్ ద్వారా ప్రత్యేకంగా రూపొందించిన వీడియోలను ప్రదర్శించి, వంట తయారీలో పదార్థాల పరిమాణం, రుచి మరియు శుచి తదితర అంశాలలో అత్యుత్తమ నైపుణ్యాలపై అవగాహన కలిగించారు. అనంతరం వంట నిర్వాహకులు తయారుచేసిన వివిధ రకాల ఆహార పదార్థాలను ప్రదర్శించగా,సామూహిక బోజనాలు చేసి రుచులను ఆస్వాదించారు. కార్యక్రమంలో బెస్ట్ రుచులను ప్రదర్శించిన నిర్వాహకులను అభినందిస్తూ బహుమతులను ప్రదానం చేశారు. మెనూ నిర్వహణపై మండల విద్యాశాఖ అధికారులు ప్రత్యేక సూచనలు చేస్తూ,వంద శాతం విద్యార్థులు మధ్యాహ్న భోజనాలు చేసేలా రుచికరమైన వంటలు తయారు చేసేందుకు ఈ శిక్షణ ఉపయుక్తంగా వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు బి.మాల్యాద్రి, కె.శర్వాణి, ప్రధానోపాధ్యాయుడు గని.వెంకటేశ్వర్లు,అకౌంటెంట్ రామచంద్రుడు, సిఆర్పీలు, మండలంలోని కుకింగ్ ఏజెన్సీలు, హెల్పర్లు పాల్గొన్నారు.

## సమయ పాలన పాటించని

# సచివాలయం సిబ్బంది



అగ్ని న్యూస్,గిద్దలూరు: పట్టణంలోని ఏబీఎం పాలెం 3,4 వ వార్డు సచివాలయంలో సాయంత్రం 4.35 నిమిషాలకు ఇద్దరు ఉద్యోగులు మాత్రమే అందుబాటులో ఉన్నారు. ప్రతిరోజు సాయంత్రం మూడు గంటల నుంచి ఐదు గంటల వరకు ప్రత్యేక గ్రీవెన్స్ లను నిర్వహించాల్సి ఉంది. కానీ ఉద్యోగులు మాత్రం అందుబాటులో ఉండటం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. రెండంతస్తుల మేడ ఎక్కి పైకి వస్తే ఇక్కడ మాత్రం ఉద్యోగులు లేక సమస్య పరిష్కారం కాక వెనుతిరగాల్సి వస్తుందని అధికారులు స్పందించి పర్యవేక్షించి సచివాలయాలను గాడిలో పెట్టాల్సి ఉంది. ఉద్యోగులు సమయపాలన పాటిస్తూ వచ్చేలా చూడాల్సి ఉంది.

# పోతలపాడు లో కార్డన్ సెర్చ్





అగ్ని న్యూస్,తర్లుపాడు: మండలంలోని పోతలపాడు గ్రామంలో పొదిలి సిఐ మల్లిఖార్జున ఆధ్వర్యంలో తర్లుపాడు ఎస్ఐ వేముల సుధాకర్ బాబు కార్డన్ సర్చ్ నిర్వహించారు. పోతలపాడులో ఆరు మోటార్ వెహికిల్స్ ని సీజ్ చేసినట్లు తెలిపారు. సరైన డాకుమెంట్స్ లేని మోటార్లను సీజ్ చేయటం జరుగుతుందని అంతేకాకుండా ఎలక్షన్ ఫలితాలు వెలుబడే వరకు గొడవలకు తావు ఇవ్వకుండా ఉండాలని గొడవలకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

# శోభాయాత్ర ను జయప్రదం చేద్దాం - శిరసనగండ్ల



అగ్ని న్యూస్, మార్కాపురం: జూన్ ఒకటో తేదీన హనుమత్ జయంతి సందర్భంగా మార్కాపురం పట్టణంలో నిర్వహించే హనుమత్ శోభాయాత్రను విజయవంతం చేసేందుకు హిందూ యువత పెద్ద ఎత్తుగా తరలిరావాలని శోభాయాత్ర కమిటీ ప్రతినిధి శిరసనగండ్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన పట్టణంలోని సుందరయ్య కాలనీలో హిందూ యువతతో సమావేశం నిర్వహించి శోభాయాత్ర వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా శోభాయాత్ర కరపత్రాలు పంపిణీ చేశారు. జూన్ 1 వ తేదీ సాయంత్రం ఐదు గంటలకి తర్లుపాడు రోడ్డులోని ఆంజనేయస్వామి గుడి వద్ద నుండి శోభాయాత్ర ప్రారంభమవుతుందని ఈ సందర్భంగా శ్రీనివాస్ తెలిపారు.



# గుడ్ న్యూస్ చెప్పిన వాతావరణ శాఖ

అగ్ని న్యూస్,విశాఖపట్నం: వాతావరణ శాఖ గుడ్ న్యూస్ చెప్పింది.రైతాంగానికి భారత వాతావరణ శాఖ శుభవార్త చెప్పింది. నైరుతి రుతుపవనాలు వేగంగా కదులుతున్నాయని తెలిపింది. రానున్న 24 గంటల్లో నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకుతాయని వాతావరణ శాఖ వెల్లడించింది. కేరళను తాకిన 5 రోజుల్లో ఏపీ, తెలంగాణకు ఇవి విస్తరించనున్నాయి.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ఆ మూడు రోజులు మద్యం అమ్మకాలు నిషేధం


### - డీజీపీ గుప్తా



అగ్ని న్యూస్, విజయవాడ: అవును మీరు చదివింది నిజమే..ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో మూడు రోజుల పాటు మద్యం అమ్మకాలు నిలిపివేస్తున్నట్లు డీజీపీ తెలిపారు.కౌంటింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని డీజీపీ హరీశ్ గుప్తా వెల్లడించారు. జూన్ 3, 4, 5 తేదీల్లో మద్యం అమ్మకాలను నిషేధించాలని అన్ని జిల్లాల అధికారులను ఆదేశించారు.అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని హెూటల్స్, లాడ్జీలలో తనిఖీలు చేసి అనుమానితులను అదుపులోకి తీసుకోవాలన్నారు. సోషల్ మీడియాలో వచ్చే వార్తలనూ ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## జూన్ 1 సాయంత్రం ఎగ్జిట్ ఫలితాలు విడుదల

# జూన్ 4న ఎన్నికల ఫలితాలు




అగ్ని న్యూస్, హైదరాబాద్: నాలుగో విడతలోనే అత్యధిక పోలింగ్ జరిగిందని, ఇప్పటివరకు జరిగిన ఆరు విడతల ఎన్నికల్లో నాలుగో విడతలోనే అత్యధికంగా 69.16 శాతం పోలింగ్ నమోదైనట్లు ఈసీ వెల్లడించింది. అత్యల్పంగా ఐదో విడతలో 62.20 శాతం ఓటింగ్ జరిగినట్లు పేర్కొంది.మొత్తం 543 లోక్సభ స్థానాల కు గానూ ఇప్పటివరకు 486 స్థానాలకు పోలింగ్ జరగగా, మిగిలిన 57 స్థానాలకు జూన్ 1న ఎన్నికలు జరగనుంది. తెలుగు రాష్ట్రాల్లో నాలుగో విడతలో పోలింగ్ జరిగిన సంగతి తెలిసిందే. కాగా ఈ ఫలితాలు జూన్ 4వ తేదీన వెలువడనున్నాయి.

# అంగట్లో సరుకుల్లా ముక్కుపచ్చలారని చిన్నారులు

## - హైదరాబాద్ చైల్డ్ ట్రాఫికింగ్ కేసులో సంచలన నిజాలు



అగ్ని న్యూస్ హైదరాబాద్బీ ఢిల్లీ, పుణె కేంద్రంగా పిల్లల విక్రమ ముఠా దందా యథేచ్ఛగా కొనసాగుతోందని పోలీసుల విచారణలో వెల్లడైంది. దాంతో చైల్డ్ ట్రాఫికింగ్ సీక్రెట్ గుట్టురట్టు చేసేందుకు ఢిల్లీకి వెళ్లారు తెలంగాణ పోలీసులు.ఢిల్లీలో పిల్లల విక్రయ ముఠాల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.పిల్లలు లేని తల్లిదండ్రులు ఆరాటం .ఆ దళారులకు వ్యాపారంగా మారింది. అభం శుభం ఎరుగని చిన్నారులను.. ముక్కు పచ్చలారని పిల్లలను అంగట్లో సరుకులాగా అమ్ముతున్నారు. సంతానం లేని తల్లిదండ్రులు లక్షలకు లక్షలు కుమ్మరించి కొంటున్నారు. మేడ్చల్ జిల్లా మేడిపల్లి కేంద్రంగా నడిచిన పిల్లల విక్రయ ముఠా రాకెట్ ని చెందించారు రాచకొండ కమిషనరేట్ పోలీసులు. 13మంది పిల్లలను రక్షించి 11మంది నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. పిల్లలను కొనుగోలు చేసిన తల్లిదండ్రులు సైతం రాచకొండ కమిషనరేట్ ముందు ఆందోళనకు దిగారు. మాపిల్లలను మాకివ్వండి అంటూ కన్నీరుమున్నీరుగా విలపించారు.మాతృత్వాన్ని అంగట్లో సరుకుగా మార్చేశారు.. కొంతమంది కేటుగాళ్లు.పీర్జాదిగూడలోని ఫస్ట్ ఎయిడ్ సెంటర్ అడ్డాగా సాగుతున్న ఈ దందాకు మేడిపల్లి పోలీసులు చెక్ పెట్టారు. చిన్నారులను విక్రయిస్తున్న అంతర్ రాష్ట్ర ముఠాను అదుపులోకి తీసుకున్నారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

*... Enter to Learn – Leave to Serve ...*

# ANDHRA KESARI VIDYA KENDRAM

# AKVK

## Junior, Degree & P.G. College

**PRIVATE COLLEGE**




Anjaiah Road, Ongole,
Prakasam Dist. A.P. 523 002
Cell : 833104 1187
833104 1188

**ADMISSIONS OPEN**
**2024-2025**

**INTERMEDIATE**
M.P.C | C.E.C
Bi.P.C | H.E.C
M.E.C | M.L.T

**DEGREE COURSES**
B.Sc | B.C.A
B.Com | B.A

**PG COURSES**
M.Sc
M.Com




జై శ్రీరామ్
శ్రీరస్తు
శుభమస్తు
అవిఘ్నమస్తు
హనుమాన్ జయంతి సందర్భముగా
20 అడుగుల భారీ హనుమాన్ విగ్రహంతో అంగరంగ వైభవంగా...
స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీ క్రోధి నామ సంవత్సర
వైశాఖ బహుళ దశమి శనివారం
హనుమాన్ శోభాయాత్ర
ది. 01-06-2024
శనివారం సా॥ 4 గం॥లకు
మార్కాపురం పట్టణంలో
తర్లుపాడు రోడ్ నందు గల
ఆంజనేయస్వామి దేవాలయం
నుండి శోభాయాత్ర ప్రారంభమగును.







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)